**పత్రికా ప్రకటన:**

**08.01.2025**

# ప్రయాణికుల సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు వేదికగా 'మెట్రో' ముఖ్యమైన స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వెల్లడించిన మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి

నిత్యం లక్షలాదిగా ప్రయాణించే మెట్రో రైల్ ఇప్పుడు ప్రయాణికులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా మెట్రోను ఆశ్రయిస్తూ ప్రయాణిస్తున్న అనేక మందిలో వివిధ కళా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఉన్న అభిరుచిని ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ఇవ్వనున్నది మెట్రో. ఇందుకు ఎంజీబీఎస్ వంటి కొన్ని విశాలమైన స్టేషన్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు తగిన స్థలం కేటాయించనున్నట్టు హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎల్ అండ్ టీ మెట్రో, హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థలు 'మి టైం ఆన్ మెట్రో' పేరుతో మూడు రోజుల వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాయి.

ఈ మెట్రో పండుగను జేబీఎస్ మెట్రో స్టేషన్ లో హెచ్ఎంఆర్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ ఎండీ, సీఈఓ శ్రీ కేవీబీ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. మెట్రో అంటే కేవలం కాంక్రీట్, గోడల నిర్మాణాలతో కూడిన ఒక రవాణా వ్యవస్థ మాత్రమే కాదని, ఇది హైదరాబాద్ జనజీవితాలలో ముడిపడి ఉన్న ఆత్మ వంటిదని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్ ని ఒక అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి గారి సూచనలను దృష్టిలో పెట్టుకొని మెట్రో ద్వారా మరింత అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. కొన్ని ముఖ్యమైన స్టేషన్ల జంక్షన్లను విశాలమైన స్థలాలను ప్రత్యేక హబ్ లుగా, అంతర్జాతీయ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు.

**కొత్త కారిడార్లకు మెగా జంక్షన్:**

ఫేజ్ - 2 పార్ట్-'బి' లోని ప్రతిపాదిత జేబీఎస్ - శామీర్ పేట్ (22 కి.మీ), ప్యారడైజ్ - మేడ్చల్ (23 కి.మీ) మార్గాలకు ఉమ్మడిగా ఒక మెగా జంక్షన్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రెండవ దశ పార్ట్ 'ఏ' అయిదు కారిడార్లకు సంబంధించి ఇప్పటికే కేంద్రానికి పంపిన డీపీఆర్ లను త్వరలో ఆమోదింప జేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ అనుమతులు రాగానే ఆ పనులు త్వరితగతిన ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ లోగా పాతనగరంలో భూసేకరణ చేస్తూనే, రోడ్డు విస్తరణకు, మెట్రో నిర్మాణానికి కూల్చివేతల పనులు త్వరలోనే చేపట్టనున్నట్టు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ శ్రీ కేవీబీ రెడ్డి మాట్లాడుతూ మెట్రో రైళ్లలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అదనపు రైళ్లను కొనుగోలు చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 18 నెలల్లో కొత్త రైళ్లు వస్తాయని ఆయన అన్నారు. అయితే ప్రయాణికులు ఇంకా క్రమశిక్షణను అలవర్చుకుంటే రద్దీ సమస్య చాలా వరకు తగ్గుతుందని చెప్పారు.

'మి టైం ఆన్ మెట్రో' ప్రచారంలో భాగంగా లఘు చిత్రాలను, నృత్యాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అలాగే సంక్రాంతి సంబురాలు, ఈ ప్రచార కార్యక్రమం ప్రతిబింబించేలా రూపొందించిన మెట్రో రైలుని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, శ్రీ కేవీబీ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

---O---

**Media Release**
**January 08, 2025**

**Metro as a Platform to Showcase Passengers' Creative Skills**

**Special arrangements are being made at key stations, announced by Metro MD Mr. NVS Reddy**

The Metro Rail, which is used by lakhs of passengers daily, is now set to offer a new experience to its passengers. The Metro is providing a great opportunity for many people who rely on it as a solution to traffic problems and to showcase their interests in various fields of art, literature, and culture. Mr. NVS Reddy, MD of HMRL and HAML, revealed that suitable space will be allocated at some spacious stations like MGBS for passengers to showcase their skills. On the occasion of the Sankranti festival, L&T Metro and Hyderabad Metro Rail companies have launched a three-day innovative promotional campaign called 'MeTimeOnMy Metro'.

This Metro festival was inaugurated today at JBS Metro Station by HMR MD Mr. NVS Reddy and L&T Metro Rail Hyderabad MD & CEO Mr. KVB Reddy. Mr. NVS Reddy stated that the Metro is not just a transportation system made of concrete and walls, but it is the soul of the city, reflecting the city's socio cultural ethos.

Mr. NVS Reddy mentioned that plans are being prepared to further develop the Metro, keeping in mind the Chief Minister Mr A Revanth Reddy's directives to transform Hyderabad into an international city. He revealed that some key station junctions and spacious areas will be developed as special hubs and international centers.

Mr. NVS Reddy has also indicated that plans are being prepared to establish a mega junction station for the proposed JBS - Shameerpet (22 km) and Paradise - Medchal (23 km) routes in Phase-2 Part-'B' as per the CM's instructions. He revealed that efforts are underway to get the DPRs sent to the center for the five corridors in Phase-2 Part 'A' approved soon, and once the approvals are received, the works will commence swiftly. Meanwhile, land acquisition in the old city, road

widening, and demolition works for Metro construction will begin soon, Mr. NVS Reddy said.

L&T Metro Rail MD Mr. KVB Reddy mentioned that arrangements are being made to purchase additional trains to accommodate the increasing crowd in Metro trains. He said that new trains will arrive within 18 months of placing the order. However, he mentioned that if passengers adopt more discipline, the crowd problem will be significantly reduced.

As part of the 'MeTimeOnMyMetro' campaign, short films and dances were showcased on this occasion. Mr. NVS Reddy and Mr. KVB Reddy flagged off a Metro train designed to reflect the Sankranti celebrations and this promotional campaign.


బయటకి దారి
EXIT


ME TIME ON MY METRO
ME TIME ON MY METRO
ME TIME ON MY METRO


8th,9th
0th of

